# 16. కిరీటం

పాఠం



అల్లీబిల్లీ జాబిల్లి
అల్లరిచేసే మా మల్లి
పట్టుచీర కట్టింది
బొట్టు కాటుక పెట్టింది
చేతికి గాజులు తొడిగింది
కాళ్లకు గజ్జెలు కట్టింది

నడుముకు ఒడ్డాణం పెట్టింది
మెడలో హారం వేసింది
జడలో మల్లెలు తురిమింది
తలకు కిరీటం పెట్టింది
ఎత్తుపీటపై కూర్చుంది
తానే రాణినని మురిసింది.

### వినండి - మాట్లాడండి



(అ) గేయం పాడండి. అభినయించండి.

(ఆ) పాఠం బొమ్మను చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

(ఇ) పాప తలపై ఏముంది? ఎందుకు పెట్టారు?

(ఈ) మీరు ఫోటో ఎప్పుడైనా దిగారా? ఎప్పుడు?

(ఉ) పాపను ఎవరెవరు ముస్తాబు చేశారు? ఎందుకు?

(ఊ) పాపలా ఎవరెవరు కిరీటం పెట్టుకుంటారు?

### చదవండి

(అ) కింది వాక్యాలను, పదాలను గేయంలో గుర్తించండి.

1. అల్లీబిల్లీ జాబిల్లి.
2. పట్టుచీర కట్టింది.
3. గేయంలో ‘ది’ తో ముగిసే పదాలను (ఉదా: పెట్టింది) గుర్తించి ‘◯’ చుట్టండి.
4. గేయంలో ‘ి’, ‘ీ’ ఉండే అక్షరాలను గుర్తించి ‘◯’ చుట్టండి.

(ఆ) కింది బొమ్మలను చూసి వాక్యాలు చెప్పండి. కింది వాక్యాల్లోని ‘ి’, ‘ీ’ ఉన్న పదాలకు ‘◯’ చుట్టండి.



కాకి తలపై కిరీటం ఉంది.



కిరీటం పక్కన పెట్టి కాకి నీళ్లు తాగుతున్నది.



కాకి కిరీటం చిలుక పెట్టుకుంది.

© SCERT not to be republished

(ఇ) కింది గళ్లల్లోని ' ి ', ' ీ ' తో ఉన్న అక్షరాల్లో తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
| ి | కి | గి | చి | జి | టి | డి | తి | ది | ని | పి | బి | మి | యి | రి | లి | వి | శి | సి |
| ీ | కీ | గీ | చీ | జీ | టీ | డీ | తీ | దీ | నీ | పీ | బీ | మీ | యీ | రీ | లీ | వీ | శీ | సీ |

(ఈ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదవండి. అక్షరాలను గుణింతాల చార్టులో గుర్తించండి.







| సంచి | సీసా | విమానం | మీసం | కిరీటం |
|---|---|---|---|---|
| సం చి | సీ సా | వి మా నం | మీ సం | కి రీ టం |

© SCERT not to be republished

(ఉ) కింద గీత గీసిన అక్షరాల్లో తేడాను గుర్తిస్తూ పదాలు చదవండి.

| ి | ీ | ి | ీ |
|---|---|---|---|
| ఇ | ఈ | ఇ | ఈ |

కిటికి - కీటకం     నిజం - నీడ

గిలక - గీత     పిలక - పీట

చిలక - చీమ     మిరప - మీగడ

జింక - జీడి     వరి - లారీ

తిగ - తీగ     చలి - లీల

సినిమా - సీసా     శివ - శీను

**(ఊ) కింది పదాలు చదవండి. సరైన పదాలు జతపరచి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| గాలి | అరిచింది | 1. | కాకి అరిచింది |
| సీసా | వీచింది | 2. | ................................ |
| కాకి | పగిలింది | 3. | ................................ |
| పాప | ఉరిమింది | 4. | ................................ |
| కాయ | పాడింది | 5. | ................................ |
| చీమ | కాసింది | 6. | ................................ |
| ఆకాశం | పాకింది | 7. | ................................ |

**(ఎ) కింది వాక్యాలను చదవండి.**

1. ఈ సీసా పాలసీసా.
2. కాలిమీద చీమ పాకింది.
3. బీరతీగ మీద కాకి వాలింది.
4. నీలిమ పాట పాడింది.
5. ఈ కిరీటం నీకా? నాకా?





## రాయండి

**(అ) కింది అక్షరాలకు ా, ి, ీ ఉంచి రాయండి.**

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | స |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ా | | | | | | | | | | | | | | | | | | |
| ి | | | | | | | | | | | | | | | | | | |
| ీ | | | | | | | | | | | | | | | | | | |

©SCERT not to be republished

(ఆ) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.

1.  కాయ తింటాం. 2.  కారం.

.................................................. ..................................................

.................................................. ..................................................

3.  కలసి ఉంటాయి.

..................................................

..................................................

(ఇ) ి, ీ లతో వచ్చే అమ్మాయిల పేర్లతో ఖాళీలు నింపండి. వాక్యాలు రాయండి.

1.  జాన............. జానకి 2 వ తరగతి. పాట పాడింది.

2.  నీ.............మ ........... 3 వ ............. ఆట.............

3.  .............మల ........... 4 వ ............. కథ .............

4.  .............త ........... 5 వ .................. పేరు .............

© SCERT not to be republished

(ఈ) కింది పదాలు చదవండి. వాటిలో ఎటు చదివినా ఒకేలా ఉండే పదాలు కొన్ని ఉన్నాయి. వాటిని ఏరి రాయండి.

| | | |
|---|---|---|
| పడగ | గిలక | సీసా |
| నంది | జామ | టమాట |
| కిటికి | వికటకవి | బిరబిర |
| విరివి | కలక | నటన |

1. ........................ 4. ........................
2. ........................ 5. ........................
3. ........................ 6. ........................

(ఉ) కింది వాక్యాలను గీతల మధ్య అందంగా రాయండి.

గీత గిరగిర తిరిగింది

నీలిమ బిరబిర నడిచింది

పావని గబగబ చదివింది



(ఊ) కింది బొమ్మలను చూడండి. మీరూ గీయండి. పేర్లు రాయండి.





© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ